# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 24, జనవరి 2026




# ఏసీబీకి చిక్కిన మరో అధికారి..




- రూ.2 లక్షల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా అసిస్టెంట్...
- తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగిపై ఏసీబీ కేసు
- సదా బైనామా రిజిస్ట్రేషన్‌కు లంచం డిమాండ్ చేసిన అధికారి

**బజార్‌హత్నూర్, జనవరి 23, ప్రభాతవార్త**

తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్‌రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. రూ.2 లక్షల లంచం తీసుకుంటున్న సమయంలో ఆయనను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ప్రెస్‌నోట్‌లో ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారుడి నుంచి లంచం తీసుకుంటున్న సమయంలో విద్యాసాగర్ రెడ్డిని పట్టుకున్నారు. బలాన్పూర్ శివార్ పరిధిలోని సర్వే నెం.11/ఎలో ఉన్న 8.35 ఎకరాల భూమికి సంబంధించిన సదా బైనామా రిజిస్ట్రేషన్ ఫైల్‌ను ప్రాసెస్ చేసి ఫార్వర్డ్ చేయడానికి లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. రూ.2 లక్షలు నగదును నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అధికారిక విధులను సరిగా నిర్వహించకుండా, అక్రమ లాభం పొందాలనే ఉద్దేశంతో నిందితుడు దురుద్దేశపూరితంగా వ్యవహరించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, కరీంనగర్‌లోని ఎస్పీఈ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. లేదా చరవాణి నంబర్ 9440446106కు సంప్రదించాలన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

# సింగరేణికి రావాల్సిన రూ. 49 వేల కోట్లు వెంటనే చెల్లించాలి

★ ఏఐటీయూసీ ★ నైనీ బ్లాక్ కుంభకోణంపై న్యాయ విచారణకు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్



**నస్పూర్, జనవరి 23, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థను పాలక పక్షాలు ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయని, గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిపి సంస్థకు రూ. 49 వేల కోట్ల బకాయిలు పడ్డాయని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ-1, ఎస్ఆర్పీ-3 గనుల వద్ద శుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నైనీ బ్లాక్ వ్యవహారంలో జరుగుతున్న ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ప్రాంతంలో రాజకీయ ఆధిపత్యం కోసమే ప్రధాన పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కార్మికుల సంక్షేమంపై వాటికి చిత్తశుద్ధి లేదని సీతారామయ్య విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 29 వేల కోట్లు, కాంగ్రెస్ పాలనలో రూ. 20 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని వివరించారు. ఐఎన్‌టీయూసీ నాయకులు కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా, తమ ప్రభుత్వం ద్వారా ఈ బకాయిలను విడుదల చేయించాలని అన్నారు. 2014 తర్వాత సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి సంస్థ దోపిడీకి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే దీర్ఘకాలిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. మెడికల్ బోర్డు ఏర్పాటు, సొంత ఇంటి పథకం అమలు, కోల్ ఇండియా తరహాలో అలవెన్స్‌లపై పన్ను భారం యాజమాన్యమే భరించడం వంటి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. ఎన్నికల హామీలైన మిగతా 2లో..

# పిల్లల అక్రమ దత్తత కేసులో నిందితుల అరెస్ట్

**లక్షెట్టిపేట జనవరి 23, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని మోదల గ్రామంలో ఒక చిన్నారిని అక్రమంగా దత్తత తీసుకున్నారనే సమాచారంపై చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ఫిర్యాదు చేయగా, దాని ఆధారంగా జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్ కింద కేసు నమోదు చేసి గ్రామానికి చెందిన దత్తత తీసుకున్న తల్లిదండ్రులు ఎలుగటి తిరుపతి, ఎలుగటి కళావతిలపై విచారణ ప్రారంభించడమైంది..విచారణలో భాగంగా అక్రమంగా దత్తత తీసుకున్న మూడేళ్ల బాలికను చైల్డ్ వెల్ఫేర్ అధికారులు రక్షించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఆదిలాబాద్ ఎదుట హాజరుపరచడం జరిగింది..తదుపరి విచారణలో పరిగిపండ్ల విజయలక్ష్మి ్ర, భర్త: వెంకటేశ్వర్లు, వయస్సు: 47 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: టైలరింగ్, నివాసం: ఇంటి నెం. 7313, తీగల్ పహాడ్, అల్లూరి సీతారామరాజు కాలనీ, మిగతా 2లో..



# జాతీయస్థాయిలో జిల్లాకు గుర్తింపు తెచ్చిన కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన వెంకటేష్ ధోత్రే జిల్లాను అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచడంతో పాటు కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు నీతి అయోగ్‌లో జాతీయస్థాయి గుర్తింపు తీసుకువచ్చారని ప్రస్తుత జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యా శాఖలో ప్రత్యేక కార్యదర్శిగా పదోన్నతిపై వెళుతున్న వెంకటేష్ ధోత్రే వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్పి చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్‌రావులతో కలిసి మిగతా 2లో..




## ప్రభుత్వ ఉద్యోగులు
# సమయపాలన పాటించాలి



**ఆసిఫాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:**

కలెక్టరేట్‌లోని పలు శాఖల అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో హెచ్ విభాగ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో ప్రభుత్వ మిగతా 2లో..

# పిల్లల అక్రమ దత్తత కేసులో నిందితుల అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

మంచిర్యాల, బొజ్జ స్వరూప, భర్త: శ్రీనివాస్, వయస్సు: 41 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: లక్ష్మి నారాయణ ఆస్పత్రి వర్కర్, నివాసం: ఇంటి నెం. 204, మహాలక్ష్మివాడ, లక్షెట్టిపేట, ప్రస్తుతం నివాసం: సూరారం గ్రామం, లక్షెట్టిపేట మండలంఅనే వారు పిల్లలు లేని దంపతులను ఆసరాగా తీసుకొని, వారి వద్ద భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి, ఎలాంటి చట్టబద్ధమైన దత్తత నిబంధనలు పాటించకుండా పిల్లలను అక్రమంగా దత్తతకు ఇచ్చినట్లు గుర్తించడం జరిగింది. పైన పేర్కొన్న నిందితులను అరెస్ట్ చేసి, న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నారు. ఇంకా ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. తదుపరి విచారణ కొనసాగుతుంది. ఇట్టి కేసులో నిందితులను పట్టుకోవడంలో చాక చక్యంగా వ్యవహరించిన సిబ్బంది శ్రీకాంత్, మల్లేష్, బగ్గని సత్యనారాయణ, ఎంబడి సత్యనారాయణ, మురళి, ప్రవళిక లను అబినందించడం జరిగింది..హెచ్చరిఅక్రమంగా పిల్లలను దత్తత తీసుకున్నా, ఇచ్చినా, రవాణా చేసినా లేదా తరలించినా సంబంధిత వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డి. రమణ మూర్తిసర్కిల్ ఇన్‌స్పెక్టర్, జి. సురేష్,సబ్ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, లక్షెట్టిపేట తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులు
# సమయపాలన పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగులు, అధికారులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. నిబద్ధతతో, క్రమశిక్షణతో పని చేయాలని, విధులకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# జాతీయస్థాయిలో జిల్లాకు గుర్తింపు తెచ్చిన కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

(మొదటిపేజీ తరువాయి)

వెంకటేష్ ధోత్రేను శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్ గా పనిచేసిన సమయంలో అధికారుల సమన్వయంతో నీతి అయోగ్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి జాతీయస్థాయిలో మంచి ర్యాంకు సాధించి జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ముందు వరుసలో ఉంచుదామని తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లా శాంతి భద్రతలను అదుపులో ఉంచడంతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ, సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సమన్వయంతో పని చేశారని తెలిపారు. వెంకటేష్ ధోత్రే మాట్లాడుతూ జిల్లాలో 23 నెలల పాటు జిల్లా కలెక్టర్ గా పని చేసిన సమయంలో అధికారులు అందించిన సహకారంతో పార్లమెంట్, శాసనమండలి, సర్పంచ్ ఎన్నికలు, భారీ వర్షాల సమయంలో ప్రజారక్షణ చర్యలు చేపట్టడంలో, ఇతర సంఘటనలను నియంత్రించడంలో విజయవంతంగా పని చేశామని తెలిపారు. ఆదివాసీలకు అండగా అధికారులు పని చేయాలని, ఆసిఫాబాద్ అనే పేరు తన మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఉద్యోగులు, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణికి రావాల్సిన
# రూ. 49 వేల కోట్లు వెంటనే చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

మారు పేర్లు, సొంత పేర్ల మార్పిడి ప్రక్రియను తక్షణమే చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో యూనియన్ నాయకులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, ఎస్‌కే బాజీ సైదా, మోత్కూరి కొమురయ్య, మురళి చౌదరి, దాడి రాజయ్య, అఫ్రోజ్ ఖాన్, రాజ్ కుమార్, తౌటం మల్లేష్, అంబాల రవి, పరశురాములు, అనంతరెడ్డి, రాచర్ల రవీందర్, బట్టూరి శ్రీకాంత్, ఆడెపు సురేష్, సుధాకర్, కాసిపేట విక్కీ, క్రాంతి కుమార్, కుమారస్వామి, కారుకూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# టచ్ హాస్పిటల్‌లో అరుదైన హైరిస్క్ హృదయ శస్త్ర చికిత్స

★ 3డీ ఇమేజింగ్ పద్ధతిలో విజయవంతంగా స్టెంట్ అమరిక ★ హైదరాబాద్ తర్వాత ఇక్కడే తొలిసారి

**మంచిర్యాల, జనవరి 23, ప్రభాతవార్త**




జిల్లా కేంద్రంలోని టచ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక ఇంట్రవాస్క్యులర్ ఆప్టికల్ కొహెరెన్స్ టోమోగ్రఫీ (ఓసిటి) విధానంతో అరుదైన గుండె శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. తీవ్ర ఛాతీ నొప్పితో ఆసుపత్రిలో చేరిన శంకరమ్మ (65) అనే రోగికి సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజేష్ భుర్కుండే ఈ అధునాతన పద్ధతిలో ఆంజియోప్లాస్టీ పూర్తి చేశారు. హైదరాబాద్ మినహా తెలంగాణలో ఈ తరహా చికిత్స అందుబాటులోకి రావడం జిల్లాలో ఇదే మొదటిసారి. రోగి గుండె రక్తనాళాల్లో క్యాల్షియం పేరుకుపోయి ఏర్పడిన బ్లాకేజీలను గుర్తించిన వైద్యులు, ఓసిటి ఇమేజింగ్ ద్వారా స్టెంట్ వేయాలని నిర్ణయించారు. సాధారణంగా పాత పద్ధతిలో రోగికి డై ఇంజెక్ట్ చేసి, ఎక్స్‌రే చిత్రాల ద్వారా పూడికలను గుర్తించేవారు. దీనివల్ల రక్తనాళాల లోపలి పరిస్థితిపై పూర్తి స్పష్టత ఉండేది కాదు. ఓసిటి పద్ధతిలో క్యాథెటర్ ద్వారా 360 డిగ్రీల సూక్ష్మ కెమెరాను పంపి, రక్తనాళం లోపలి భాగాన్ని 3డీ వ్యూలో పరిశీలిస్తారు. దీనివల్ల పూడిక స్వభావం, అది ఎంత మేర విస్తరించింది, రక్తనాళం వ్యాసం ఎంత అనే అంశాలను ఖచ్చితంగా అంచనా వేసి స్టెంట్‌ను అమర్చడం సాధ్యమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా మూడేళ్ల క్రితమే అందుబాటులోకి వచ్చిన ఈ అత్యాధునిక టెక్నాలజీని జిల్లా ప్రజలకు చేరువ చేయడం గర్వకారణమని డాక్టర్ రాజేష్ భుర్కుండే తెలిపారు. ఖచ్చితమైన సమాచారంతో స్టెంట్ వేయడం వల్ల భవిష్యత్తులో సమస్యలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని వివరించారు. గుండె సంబంధిత సమస్యలతో బాధపడేవారు అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, టచ్ ఆసుపత్రిలోని సేవలను వినియోగించుకోవాలని కోరారు. విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేసిన వైద్య బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని రోగి బంధువులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

**వాంకిడి, జనవరి 23, ప్రభాతవార్త:**



ప్రభుత్వ జూనియర్ కళాశాల వాంకిడి లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎం చంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులని వారికి మంచి నైపుణ్యంతో కూడిన విద్యా బోధన చేయవలసిన బాధ్యత ఉపన్యాసకులదని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ శ్రీ కృష్ణ ఆదిత్య సహకారంతో కళాశాలకు 4 డిజిటల్ టీవీలు, ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్ కళాశాల నిర్వహణకు కావలసిన గ్రాంట్, మైనర్ రిపేర్ వర్క్స్ కొరకు గ్రాంట్ ను విడుదల చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఉపన్యాసకులకు హాజరు శాతాన్ని పెంచేందుకు ఎఫ్ ఆర్ ఎస్ సిస్టమును తీసుకువచ్చారని మరియు కార్యాలయ నిర్వహణ కొరకు హెచ్ ఆర్ ఎం ఎస్ వ్యవస్థ వచ్చినదని తెలియజేశారుప్రభుత్వ పాఠశాలలో చదివినటువంటి విద్యార్థులందరూ ప్రభుత్వ కళాశాలలో ప్రవేశం పొందవలసినదిగా తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా కళాశాలలో చదివి వివిధ శాఖలలో ఉద్యోగాలు పొందినటువంటి విద్యార్థుల గురించి వారి ప్రతిభా వాళ్ల గురించి తల్లిదండ్రులతో చర్చించారు ఈ సమావేశంలో తల్లిదండ్రులు కూడా వారి వారి పిల్లల ప్రతిభను గురించి నేరుగా ఉపన్యాసకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# విద్యావంతులైన యువత మున్సిపల్ ఎన్నికల్లో ముందుకు రావాలి

**మంచిర్యాల, జనవరి 23, ప్రభాతవార్త**



బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా, జగిత్యాల జిల్లా జోన్ ఇంచార్జి కాదాసి రవీందర్ శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వక చారిటబుల్ ట్రస్ట్ ప్రాంగణంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లా పరిధిలోని మంచిర్యాల, బెల్లంపల్లి, క్యాతన్‌పల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట్ మున్సిపాలిటీలు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. అణచివేయబడ్డ వర్గాలకు అభివృద్ధి, అధికారాన్ని అందించడమే బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బి.సి., ఎస్.సి., ఎస్.టి., మైనారిటీలకు, బహుజన వాదులకు బహుజన్ సమాజ్ పార్టీ ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని తెలిపారు. సామాజిక స్పృహ కలిగిన నిరుద్యోగ యువతి-యువకులు, విద్యావంతులైన బహుజన వాదులు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి బి.ఎస్.పి ఏనుగు జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవ చేయాలనే సంకల్పం ఉన్న వారందరూ బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై పోటీ చేయాలని సూచించారు. ఈ పత్రిక సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా ఇంచార్జి దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, నస్పూర్ మండలం ఇంచార్జి వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం

**దిలావర్‌పూర్, జనవరి 23, ప్రభాతవార్త:**

విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకులు, తల్లిదండ్రుల చేతిలో ఉందని ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల అధ్యాపకుల ఆత్మీయ సమావేశంను ఇంచార్జ్ ప్రిన్సిపల్ రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కళాశాలకు మౌలిక సదుపాయాల కల్పన మేరకు తొమ్మిది లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. అధ్యాపకులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్ వంటి ఆధునిక అంశాలలో శిక్షణ ఇచ్చి వారి చేత డిజిటల్ బోధన జరిగేలా ముందడుగు వేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మన కళాశాలలో 4 స్మార్ట్ బోర్డుల ఏర్పాటు ద్వారా ఫిజిక్స్ వాలా కాన్ అకాడమీ వంటి నిపుణుల భాగస్వామ్యంతో జేఈఈ, నీట్, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడానికి ప్రత్యేక కౌన్సిలర్ల నియమించినట్లు వారి క్రీడా నైపుణ్యాలకు పదివేల విలువైన క్రీడా సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. సేవా దృక్పథ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఈ కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నస్పూర్, జనవరి 23, ప్రభాతవార్త**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్‌టిసి, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాట్టు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణను 20 శాతం మేర తగ్గించేలా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, జిల్లాలో 30 హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల దరఖాస్తు గడువు పెంపు

**జైనూర్, జనవరి 23, ప్రభాతవార్త:**

తెలంగాణ గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు మెను ప్రకారం భోజనం అందించడం జరుగుతుందని భూసిమెట్ట గిరిజన గురుకుల జూనియర్ కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ తక్షశిల అన్నారు. శుక్రవారం మండలంలోని భూసిమెట్ట గిరిజన గురుకుల పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ గురుకులాల్లో విద్యనభ్యసించడానికి ధరఖాస్తు చేసుకునే విద్యార్థులకై ప్రభుత్వం ఈ నెల 25వ తేది వరకు పొడగించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసీ గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.



## గురుకుల డిగ్రీ కళాశాలలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం

**ఆదిలాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**

అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (పురుషులు) ఆదిలాబాద్‌లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. రాజనీతి విభాగ అధిపతి లెఫ్టినెంట్ పుట్టా లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో "మై ఇండియా మై ఓట్" నినాదంతో ప్రజాస్వామ్య ప్రాధాన్యతను వివరించారు. కులం, జాతి, మతం, భాష భేదం లేకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఫామ్ నంబర్-6 ద్వారా ఓటరుగా నమోదు కావాలని తెలిపారు. విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం ఇంచార్జి ప్రిన్సిపల్ ముంతజ్ బేగం, అధ్యాపకులు శిరీష, రామకృష్ణ, సునీల్, గణేష్, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

## రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలి

**బజార్‌హత్నూర్, జనవరి 23, ప్రభాతవార్త:**

రోడ్డు భద్రతా నియమ నిబంధనలు ప్రతీ ఒక్కరూ పాటించాలని మండల ఎస్సై సంజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద స్థానిక ఎస్సై ఆటో డ్రైవర్లకు, వాహన దారులకు అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఆటోల్లో ఎక్కువ మందిని తీసుకువెళ్ళకూడదని, వాహనదారులు ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని, ఓవర్ స్పీడ్ నడపకూడదని తెలిపారు. బైకులు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. మైనర్లకు బైకులు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఆజామ్ ఖాన్, డ్రైవర్లు లక్ష్మణ్, నారాయణ, శేఖర్, భాస్కర్, విశాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**నార్నూర్, జనవరి 23, ప్రభాతవార్త:**



అందరు కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని బేతల్ గూడ సర్పంచ్ పరమేశ్వర్ అన్నారు. సర్పంచ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి నివేదిక తయారు చేసుకుందామని అన్నారు. సమావేశంలో ఉప సర్పంచ్ పెందూర్ హరికృష్ణ, గ్రామ పటేల్ భోజ్జు పటేల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కార్పొరేషన్‌పై
# బీజేపీ జెండా ఖాయం

**- గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు**

**మంచిర్యాల, జనవరి 23, ప్రభాతవార్త**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుంచి బీజేపీ పార్టీలో చేరారు. వారికి బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి 58వ డివిజన్ నుంచి మాజీ కౌన్సిలర్ బోట్ల సత్యం, 52 డివిజన్ నుండి హైటెక్ కాలనీ మాజీ అధ్యక్షులు చిట్టినేని హనుమంత్ రావు, 22 డివిజన్ రాజీవ్ నగర్ నుండి దాసరి కనకయ్య గౌడ్, పద్మ, శ్రీరాంపూర్ 3వ డివిజన్ నుంచి బరుపాటి సుమలత, మారుతి, తిరుపతమ్మ, 5వ డివిజన్ నుంచి చెరుకు మోహన్ దాస్, 56వ డివిజన్ నుంచి అడువల సురేష్, భారీగా యువకులు, మహిళలు శుక్రవారం రోజు బీజేపీ పార్టీలోకి బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరడం ఖాయం అని అత్యధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం ఖాయం అని ప్రేమేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగ శ్రీశైలం, సత్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిజెపి నాయకులు చిత్రం



# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్య

**- వైద్యులు డా. స్వరూప డా. శరత్ బాబు**

**రామకృష్ణాపూర్, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన ఉంటుందని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభసించాలని మంచిర్యాల స్వరూప హాస్పిటల్ వైద్యులు డా. స్వరూప డా. శరత్ బాబు దంపతులు అన్నారు. శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రాథమిక మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సౌండ్ సిస్టమ్ అందజేసి మాట్లాడారు. విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకున్నట్లయితే ఉన్నత శిఖరాలను చేరుతారని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలను నేర్చుకోవడానికి ఈ స్పీకర్ సిస్టమ్ బాక్స్ లు దోహదపడతాయని అన్నారు. హెడ్ మాస్టర్ వనజ మాట్లాడుతూ విద్యార్థుల అవసరం తెలుసుకొని పాఠశాలకు సహకరించిన వైద్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలియజేస్తూ తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ఉష విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లను అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అభినందిస్తూ వైద్యులు స్వరూప-శరత్ బాబు దంపతులు హెడ్ మాస్టర్ వనజను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరళ, మల్లీశ్వరి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వసంత పంచమిన సామూహిక అక్షరాభ్యాసం

## - శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహణ - కళ్యాణ్ సూపర్ మార్కెట్ వారి సహకారంతో..

**మందమర్రి, జనవరి 23, ప్రభాతవార్త**





వసంత పంచమిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సోమవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష, కార్యదర్శి దాసరి రాములు మాట్లాడుతూ విద్యతోనే ప్రగతి సాధ్యమని, గత 50 సంవత్సరాలుగా వసంత పంచమి రోజున శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సరస్వతీ దేవికి అంకితం చేయబడిన వసంత పంచమి పుణ్యదినం రోజున తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయించాలని చాలామంది ఆశపడతారని, చిన్నారులకు ఓనమాలు దిద్దించి వారి చదువుకు మొదటి అడుగు వేయించడం జరిగిందని, ప్రతి యేట పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం చేపడతామని, పిల్లలకి సరస్వతీ కటాక్షం కలగాలని అమ్మ వారిని వేడుకున్నారు. వేద పండితులు చిన్నారుల చిట్టి చేతులతో అక్షరాలు దిద్దించారు. ఈ నేపథ్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ చిన్నారులతో సందడిగా మారింది. అనంతరం అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ యొక్క కార్యక్రమానికి కళ్యాణ్ సూపర్ మార్కెట్ యాజమాన్యం అక్షరాభ్యాసం యొక్క పూర్తి సామాగ్రి పలక, బలపం, నోటు బుక్కులు, పిల్లలకు పండ్లు, బిస్కెట్స్, చాక్లెట్స్ అందించారు. ప్రతి సంవత్సరం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జరిగే సామూహిక అక్షరాభ్యాసానికి ఆనవాయితీగా కళ్యాణ్ సూపర్ మార్కెట్ యాజమాన్యం అక్షరాభ్యాసం సామాగ్రిని పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష, కార్యదర్శి దాసరి రాములు, అధ్యక్షులు బండారి సూరిబాబు, గడ్డం అనిల్, సిరిపురం శ్రీధర్, ఆచార్య శ్రీజ, మాస్టర్ రమేష్ రాజా, చిన్నారుల తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**బజార్‌హత్నూర్, జనవరి 23, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పలు పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పిప్పిరి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 2026-27 సంవత్సరానికి గాను 1వ తరగతి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల బజార్‌హత్నూర్‌లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 75 మంది చిన్నారులకు వేద పండితులు ప్రవీణ్ పంతులు ఆద్వర్యంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొంగర్ల శారదా రాజన్న, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ వద్యాల సంగీత, పాఠశాల అధ్యక్షులు నాగనాథ్, పాఠశాల ఉపాధ్యక్షులు కొత్త శంకర్, కార్యదర్శి రాజన్న, సహకార్యదర్శి విలాస్, ప్రధానాచార్యులు వొర్ని వెంకట రమణ, ఆచార్య బృందం, పాల్గొన్నారు.





## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**లక్షెట్టిపేట, జనవరి 23, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట మున్సిపాలిటీ 14వ వార్డులో రూ.50 లక్షల నిధులతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చింత అశోక్ కుమార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పేదల అభివృద్ధికి ఆరు గ్యారంటీలు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి. ఆరిఫ్, వార్డ్ నాయకులు సుగుణాకర్, పులి అనిల్ కుమార్, యూసఫ్ ఖాన్, ఇమ్రాన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎఫ్‌డివోకు వినతిపత్రం

**జన్నారం, జనవరి 23, ప్రభాతవార్త**

జన్నారం మండలట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు జన్నారం మండల అటవీశాఖ ఎఫ్డిఓ రామ్ మోహన్ కు స్థానిక మండలంలోని నిరుద్యోగులైన ట్రాక్టర్ యజమానులు గోదావరి ఇసుక రెవెన్యూ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు ఉపాధి హామీ పనిలో భాగంగా అందించి కవ్వాల అభయ అరణ్యం ఆంక్షలు ఎత్తివేస్తూ గోదావరి ఇసుక మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందే విధంగా చూడాలని జన్నారం మండల ట్రాక్టర్ యజమానులు వినతి పత్రం అందజేశారు. పూర్తిస్థాయిలో వివరంగా చదివి ఉన్నతాధికారులకు చేరే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ట్రాక్టర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కేప నరసింహులు, మండల అధ్యక్షుడు మామిడి విజయ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సయ్యద్, దశరథ్, కమిటీ సభ్యులు మండలంలోని ట్రాక్టర్ యజమానులు అందరూ సుమారు 200 మంది పాల్గొని వినతి పత్రం అందివ్వడం జరిగింది.

## బ్యాంకుల పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**వేమనపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామీణ బ్యాంకులు ప్రవేశపెట్టే పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని నీల్వాయి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శివశంకర్ అన్నారు. గొర్లపల్లి గ్రామంలో టిజిబి బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హులైన ఖాతాదారులందరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో రూ. 436 చెల్లించి రూ.2 లక్షల బీమాను పొందలన్నారు. అటల్ పెన్షన్ యోజన పథకం, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలు ఉపయోగించుకోవాలని కోరారు.



అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ సిబ్బంది

## వివేకానంద పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**జన్నారం, జనవరి 23, ప్రభాతవార్త**

జన్నారం మండలం కలమడుగు గ్రామంలోని వివేకానంద పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేధ పండితులు శ్రీ రాజనరెంద్ర శర్మ అధ్వర్యంలో సరస్వతి పూజ చేసి, అనంతరం సామూహిక అక్షరబ్యాసం చేశారు. తల్లిదండ్రులు, తమ పిల్లలతో కలిసి పూజలో పాల్గొన్నారు. పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ వివేకానంద పాఠశాలలో సామూహిక అక్షరబ్యాస కార్యక్రమంలో పాల్గోనడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల చదువు పట్ల శ్రద్ధ కనబరుస్తున్న యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీశ్‌గౌడ్, ఇంచార్జీలు తిరుపతి, మహేశ్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వసంత పంచమి వేడుకకు హాజరైన సర్పంచ్ కావేరి

**నార్నూర్, జనవరి 23, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వసంత పంచమి వేడుకకు సర్పంచ్ బానోత్ కావేరి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పుష్కర్ రూపవతి జ్ఞానోబా పుష్కర్, ప్రధానోపాధ్యాయుడు మిలింద్ దుర్గే, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండంపల్లి ప్రభుత్వ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**దిలావర్‌పూర్, జనవరి 23, ప్రభాతవార్త:**

చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం కావడంతో దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి అమ్మవారి విగ్రహానికి వేద పండితులతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. అమ్మవారి కృపతో విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ ఆకాంక్షించారు. ఇందులో ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



సరస్వతీ దేవికి పూజలు చేస్తున్న వేద పండితులు

# ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్, బీజేపి నాయకులు

**ఉట్నూర్, జనవరి 23, ప్రభాతవార్త:**

ఉట్నూరు ఏజెన్సీలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ, పేద విద్యార్థుల కోసం మండలంలోని కుమ్మరి తాండ వద్ద యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు పనులు ప్రారంభిస్తే ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏక్బాల్, ఏఎంసి వైస్ చైర్మన్ బానోత్ జయవంతరావు, మరుసుకోల తిరుపతి లు విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ భవన్ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఏజెన్సీ ప్రాంతంలో యూనివర్సిటీ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఉట్నూరు మండలానికి సమీకృత గురుకుల పాఠశాల 200 కోట్లతో మంజూరు చేయించగా బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన జాన్సన్ నాయక్, రితేష్ రాథోడ్ లు అసత్యాలు పలుకుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పై విమర్శలు చేయడానికి రాజకీయం చేస్తూ శుక్రవారం బంద్ తలపెట్టించడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కోసం కృషి చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24 గంటలు పని చేస్తున్నారని అన్నారు. ఖానాపూర్ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రిని ఒప్పించి రెండవ దఫాలో ఖానాపూర్ కు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే ప్రకటించినప్పటికీ మున్సిపల్ ఎన్నికల్లో పబ్బం గడుపుకోవడానికి బిఆర్ఎస్ బీజేపీలు కృషి చేస్తున్నాయి అన్నారు. రెండు రోజుల క్రితం కుమ్మరి తండా వద్ద డిప్యూటీ సీఎంతో పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంత పేద ప్రజలకు విద్యా అవకాశాలు దొరకకుండా చేయడానికి కుట్ర పన్నుతున్న జాన్సన్ నాయక్, రాథోడ్ రితేష్ ల ను ఉట్నూరు మండలంలో తిరుగనియ్యమన్నారు. టిఆర్ఎస్ బిజెపి కుమ్మక్కు అయి కుట్రలు చేస్తున్నందున ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. ఖానాపూర్ ప్రాంతంలో 25 ఎకరాల ప్రభుత్వ స్థలం అందుబాటులో లేదని కలెక్టర్ సైతం నివేదిక ఇచ్చారన్నారు. శుక్రవారం బిజెపి బీఆర్ఎస్ లు నిర్వహిస్తున్న ఖానాపూర్ బంద్ ను ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఆత్రం తిరుపతి, రాహుల్, నిసార్,అన్సారీ, రాజేష్ నాయక్, కొత్తపల్లి మహేందర్, శ్రీనివాస్, యూసుఫ్, నారోజ్ రవి, కాలేరి రవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు



## ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

**వేమనపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను నిర్ణయించేది ఓటర్లే అని తహసీల్దార్ సాయిబాబు, ఎంపీడీవో కుమార్ స్వామి, ఎంఈఓ శ్రీధర్ రెడ్డి అన్నారు. వేమనపల్లి మండలలోని అన్ని గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, సర్పంచ్ ల ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అధికారులు ప్రజాప్రతినిధులు సూచించారు. విద్యార్థులతో, ప్రజలతో ఓటర్ల ప్రతిజ్ఞ చేపించారు.



శిక్షణ తరగతులు ముగిసిన అనంతరం అధికారులతో సర్పంచులు

## ముగిసిన సర్పంచుల మొదటి విడత శిక్షణ తరగతులు

**హాజీపూర్, జనవరి 23, ప్రభాతవార్త**

మొదటి విడత సర్పంచుల శిక్షణ తరగతులు శుక్రవారం నాటితో ముగిశాయి. గత ఐదు రోజుల నుండి హాజీపూర్ మండలంలోని ముల్కల్ల గ్రామం ఐజా కాలేజీలో సర్పంచ్ లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో హాజీపూర్, లక్షెట్టిపేట,దండేపల్లి, మందమర్రి, భీమారం, చెన్నూరు మండలాలకు చెందిన 100 మంది సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నిష్ణాతులైన శిక్షకులచే సర్పంచుల రోజువారి కార్యకలాలపాలపై వారి విధులు, హక్కులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, మండల పంచాయతీ అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

## బీజేపీ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

**బెల్లంపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల దరఖాస్తులను స్వీకరించడానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల కృష్ణమూర్తి, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ బుర్రెడ్ల కేశవ రెడ్డి, కో కన్వీనర్ పులగం తిరుపతి, రాచర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తగు సలహా సూచనలు తెలియజేయడం జరిగింది. అలాగే ఆశావాహుల దగ్గర నుంచి అభ్యర్థులను బయోడేటా కూడా స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారాపు శ్రావణ్, పట్టణ ఉపాధ్యక్షులు గాండ్ల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కునురాజుల అరవింద్, ఏరోజు శ్రీనివాస్, కాళ్ళపల్లి నవీన్, ఎరుకల నర్సింగ్, గోమాస కమల, ధార రాజేష్, రామోజీ శ్రీనివాస్, ఓం సాయి, మహేష్, ఉప్పు లక్ష్మి పాల్గొన్నారు.






## రోడ్డు భద్రతపై అవగాహన

**సారంగాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:**

మండలంలోని అడెల్లి పోచమ్మ ఆలయం వద్ద వాహనదారులకు ఏఎస్ఐ వసంత్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటిలో నుంచి బయటకు వచ్చే ముందు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఆల్కహాల్ సేవించి వాహనాలను నడపకూడదని, నడుపుతే కఠినమైన శిక్షలు వేయడం జరుగుతుందని అన్నారు. అరైవ్ అలైవ్ - 2026లో భాగంగా 9రోజు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది లింగరం, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పద్మశాలి సేవా భవనం ప్రారంభోత్సవం

**మంచిర్యాల, జనవరి 23, ప్రభాతవార్త**

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని క్వారీ రోడ్డులో ఉషోదయ హై స్కూల్ వద్ద నూతనంగా నిర్మించిన మంచిర్యాల జిల్లా పద్మశాలి సేవా సమాజం భవనాన్ని మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ఈ భవనాన్ని ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం పద్మశాలి సేవా సమాజం సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పద్మశాలి సభ్యులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురుక్షేత్ర స్కూల్‌లో అక్షరానికి శ్రీకారం

**బజార్‌హత్నూర్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోనీ కురుక్షేత్ర పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాబ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతి మాతా పుట్టిన రోజు పురస్కరించుకొని చిన్నారులకు నూతన అక్షర శ్రీకారం అమ్మవారి సన్నిధిలో వేద మంత్రాల సమక్షంలో వచ్చే విద్యా సంవత్సరానికి నర్సరీ తరగతిలో 2026-27 అకడమిక్ అడ్మిషన్‌లను స్వీకరించారు. ఈ సందర్భంగా వేద పండితుడు వంశీ పంతులు చిన్నారుకు తొలి అక్షరాలను సరస్వతి మాతా సమక్షంలో దిద్దించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, ప్రశాంత్, ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కవన కోకిల బంకట్ లాల్‌కి బంజారా సాహిత్య జ్ఞాన రత్న అవార్డు పురస్కారం

**నార్నూర్, జనవరి 23, ప్రభాతవార్త:**



శ్రీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు అందుకుంటున్న బంకట్ లాల్ నార్నూర్ మండలం తాడిహత్నూర్ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో బంజారా సాహిత్య జ్ఞాన రత్న అవార్డు 2026 ను కవన కోకిల, ఉట్నూర్ సాహితీ వేదిక అధ్యక్షుడు జాదవ్ బంకట్ లాల్‌ని శ్రీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫౌండేషన్ చైర్మన్ జాదవ్ వసంత రావు, వైస్ చైర్మన్ చవాన్ సేవా దాస్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. చైర్మన్ మాట్లాడుతూ పుస్తకాలు రాసి ప్రపంచానికి తెలియ జేస్తూ, పాటల రూపంలో ప్రజలకు చైతన్య పరుస్తూన్నా బంకట్ లాల్‌కి శ్రీ సేవా ఫౌండేషన్ తరుపున బంజారా సాహిత్య జ్ఞాన రత్న అవార్డు అందిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ బలిరామ్, టీటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ గణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు



చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీనియర్ సిటిజన్ నాయకులు



నివాళులర్పిస్తున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్, నాయకులు

**సారంగాపూర్, జనవరి23, ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాలలో నేతాజీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి 129 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జాం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్ మాట్లాడుతూ నేతాజీ జన్మదినాన్ని ప్రభుత్వం పరాక్రమ దివాస్‌గా నిర్వహిస్తుందని, నేతాజీ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమాన్ని నడిపి, యువతలో జాతీయ భావాన్ని పెంపొందించినారని, చివరకు విదేశాలకు వెళ్లి అక్కడ సైన్యాన్ని సమీకరించుకొని భారత దేశంలో స్వాతంత్ర సమపార్ధననే ధ్యేయంగా చలో ఢిల్లీ, జైహింద్ అనే నినాదాలతో బయలుదేరారని అన్నారు. యువతకు ఆయన ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## జవనర్ నవోదయ విద్యాలయంలో..

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్‌లోని పీఎం జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం పరాక్రమ్ దివస్ ఘనంగా జరుపుకున్నారు. విద్యాలయ ప్రిన్సిపల్ రేపాల కృష్ణ, అధ్యాపకులు జయంతి సందర్భంగా నేతాజి సుభాష్ చంద్రబోష్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి రౌండ్‌లో రాత పరీక్ష ద్వారా 6 స్కూళ్ల నుండి 24 మందిని మెరిట్ ద్వారా ఎంపిక చేయగా, రెండవ రౌండ్‌లో మల్టి మీడియా క్విజ్ 5 రౌండ్లలో నిర్వహించారు. ఇందులో పిఎంజెఎన్‌యూ కుమ్రం భీం ఆసిఫాబాద్ విద్యార్థులు మొదటి స్థానంలో, ఈఎంఆర్ఎస్ సిర్పూర్ (టి) విద్యార్థులు రెండవ స్థానంలో, ఎస్‌టి క్లారెట్ విద్యార్థులు మూడవ స్థానంలో నిలిచారు. అదే విధంగా కేజీబివి, పిఎం శ్రీ జడ్‌పిహెచ్ఎస్ సిర్పూర్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి అందించినట్లు జవహర్ నవోదయ విద్యాలయ



బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ ప్రభాకర్, ప్రిన్సిపల్ రేపాల కృష్ణ

ప్రిన్సిపల్ రేపాల కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్ల ఆధ్వర్యంలో..

సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని స్థానిక సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఒడిస్సా లోని కటక్ లో 1887 జనవరి 23న జన్మించారని, స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆజాద్ హిందూ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పాటు చేసి ఆంగ్లేయులను గడగడ లాడించిన ధీరుడని వారి త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యు.నారాయణ, హబీబ్, రవీందర్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**రెబ్బెన, జనవరి 23, ప్రభాతవార్త**

రెబ్బెన గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో శుక్రవారం సుభాష్ చంద్రబోస్ 129 జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి రెబ్బెన సర్పంచ్ దుర్గం భరద్వాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి యువ భారతావనికి ఆదర్శంగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిలిచారని, ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు



సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పించిన సర్పంచ్, తదితరులు



# రిపబ్లిక్ డే వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన మందమర్రి ఏరియా జీఎం

### - సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించాలంటూ అధికారులకు ఆదేశాలు

**మందమర్రి, జనవరి 23, ప్రభాతవార్త**

ఈ నెల 26న సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, మందమర్రి ఏరియా డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఏరియా స్టోర్స్ దూప్ సింగ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సివిల్ ఎస్.ఈ. శ్రీధర్‌తో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# జన్నారం మండల సర్పంచుల నూతన ఫోరం ఎన్నిక

**జన్నారం, జనవరి 23, ప్రభాతవార్త**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు సర్పంచుల నూతన ఫోరం కమిటీని ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం తెలిపారు. మండల సర్పంచుల నూతన ఫోరం కమిటీ అధ్యక్షుడిగా టీజీపల్లి సర్పంచ్ కుదిరి వెంకన్న ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కొత్తపేట సర్పంచ్ దినేష్ కుమార్ పవార్, ఉపాధ్యక్షులుగా బుక్య నిర్మల రవీందర్, బోడ శంకర్, పంజాల సురేష్ గౌడ్, కార్యదర్శులుగా రామటంకి రాజేష్, మెస్రం రాజ్ కుమార్, సామల విజయలక్ష్మి లక్ష్మీరాజం, కోశాధికారిగా గుగ్లావత్ శంకర్, ముఖ్య సలహాదారులుగా జక్కు సుష్మ భూమేష్, లాకావత్ సక్రు నాయక్, బొంతల నాగమణి మల్లేష్, కొత్తపెల్లి వనిత శ్రీను లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కుదిరే వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వాన్ని రావాల్సిన బకాయిలు గాని, అలాగే మండలంలోని సర్పంచులకు, వార్డు మెంబర్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి ముందు ఉంటానని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం

**జన్నారం, జనవరి 23, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి టి.బి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జన్నారం మండలం దేవునిగూడెం గ్రామంలో జిల్లా టి.బి ప్రోగ్రాం అధికారి ఎల్ సుధాకర్ నాయక్ ఆదేశాల ప్రకారం జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆధ్వర్యంలో మండలంలోని దేవుని గూడా గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 92 మందికి ఎక్స్ రేలు తీయడం జరిగిందని అలాగే 15 మందికి తెమడ పరీక్షలు జరిపామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాశ్రీ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని గూడెం సర్పంచ్ రామ టెంకి రాజేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విశ్వశ్రీ, ఎమ్మెల్ హెచ్ పి సురేష్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో ఉండాలి

**బెజ్జూర్, జనవరి 23, ప్రభాతవార్త:**



బెజ్జూర్ మండలంలోని మొగవెల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ కొడప శంకర్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ అన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న ప్రతి మహిళకు వడ్డీ లేని రుణాలను అందిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. కావున ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశానికి టీజీబి మేనేజర్ సత్య కిరణ్ మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. అనంతరం మేనేజర్ ను, ఏపిఎం ను పాలకవర్గం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మోహన్ దాసు, ఫీల్డ్ ఆఫీసర్ సాయి వెంకట చౌదరి, సీసీ కల్పన, విఓఏ సుజాత, ఉప సర్పంచు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ఉట్నూర్, జనవరి 23, ప్రభాతవార్త :**

మండలంలోని లింగోజీతండా గ్రామం న్యూ న్నలదా పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరెస్పాండంట్ జాదవ్ వసంత రావు తల్లీ తండ్రులతో కలిసి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకోవాలి

**ఆసిఫాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:**

18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకుని ఓటు హక్కు కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రతిజ్ఞ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావులతో కలిసి హాజరై ఓటరు ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ గల దేశం మన భారత దేశమని, ప్రపంచంలో ఎక్కువ ఓటర్లు కలిగిన దేశమని అన్నారు. మన దేశంలో ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటును వినియోగించుకుంటున్నారని, గ్రామీణ ప్రాంతాల ఓటర్లు చైతన్యవంతంగా తమ ఓటును వినియోగించుకుంటారని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగంలో అశ్రద్ధ వహిస్తున్నారని, అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత


సర్పంచ్ నరసయ్య, ఉపసర్పంచ్ సునిత ను సన్మానించిన ఏడిఎ నరేందర్, తదితరులు

## సర్పంచ్, ఉప సర్పంచ్‌కు సన్మానం

**తాండూర్, జనవరి 23, ప్రభాతవార్త :**

మండలంలోని గోపాల్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ గాట్ల నర్సయ్య, ఉపసర్పంచ్ గాజుల సునీతను శాలువతో సన్మానించారు, అనంతరం పిల్లలకు ఏ డి ఏ నరేందర్, ఏవో సుష్మ చిన్నారులకు అక్షర అబ్యాసం,అన్న ప్రసన్న చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ లక్ష్మినారాయణ, సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**తాండూర్, జనవరి 23, ప్రభాతవార్త :**

వసంత పంచమి సందర్భంగా తాండూరు మండలంలోని మాదారం సెక్టార్ లోని మాదారం9 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రత, హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మాదారం సర్పంచ్ కూసనపల్లి లక్ష్మి నారాయణ, వార్డు సభ్యురాలు గుండేటి లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన యూరియాను అందించాలి

**ఆసిఫాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :**



తరైతులకు నాణ్యమైన యూరియాను అందించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో కోరమండల్ అధికారులతో కలిసి నూతన సంవత్సర డైరీ 2026 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ యురియా కొరత లేకుండా రైతులకు సకాలంలో పంపిణిచేయాలని కోరమండల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మిలింద్, కార్యాలయం సిబ్బంది, కోరమండల్ అధికారులు సుధాకర్ రావు, పాపిరెడ్డి, నాయుడు, శ్రావణ్ రెడ్డి, రాజయ్య, కోరమండల్ డిస్ట్రిబ్యూటర్ (మెహర్ సాయి ఫర్టిలైజర్స్) తాటిపల్లి ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

**మంచిర్యాల, జనవరి 23, ప్రభాతవార్త**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల, రాజీవ్ నగర్ శ్రీమన్ ఎంపీసీ రెండవ సంవత్సరం విద్యార్థి ఇటీవల మహబూబ్ నగర్‌లో జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో సెలక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫిబ్రవరి 27న గుజరాత్‌లో జరగబోయే జాతీయస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటాడని, అని ప్రిన్సిపల్ బుచ్చన్న పిడి సుదీప్ తదితర ఉపాధ్యాయుల బృందం తెలిపారు.

## 27వ తేదీన సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**బెజ్జూర్,జనవరి 23,ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏ నెల 27వ తేదీన తెలంగాణ 14వ విడత సామాజిక తనిఖీ యొక్క ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు.ఇట్టి ప్రజావేదిక ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో ఏప్రిల్ 1,2024 నుండి మార్చి 31, 2025 వరకు జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో ఈనెల 21వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించిన సామాజిక తనిఖీపై ఇట్టి ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ ప్రమోద్‌రావు**

**మంచిర్యాల, జనవరి 23, ప్రభాతవార్త**

స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ నగరంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు అమలు చేయడమే కాకుండా, రోడ్డు పైకి వచ్చిన ప్రజలకు ఆరోగ్యకరమైన డ్రైవింగ్ చైతన్యం ఇవ్వడంలోనూ ముందంజ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వాహనదారులను నివారణాత్మక మార్గదర్శకంతో పాటు ట్రాఫిక్ నియమాల మూలాలు, భద్రతా నియమాలు వివరించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ, శరాబు తాగి డ్రైవ్ చేయకపోవడం,ఇతరుల రైల్వే, క్రాస్ వాక్ ప్రాంతాల్లో జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఈ వివరణ యాత్రికులలో నియమాలు పాటించే బాధ్యత పెంచేలా ప్రతి రోజు ట్రాఫిక్ ప్రవాహం ఇబ్బంది చెందే చోట్ల పై బృందం చేత ఏకాగ్రతా సూచనలు ఇచ్చుతున్నారు, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించమని గమనిస్తామని చెప్పారు. తద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించే లక్ష్యాన్ని కూడా చేరుకుంటామని వివరించారు. ముఖ్యంగా బస్టాండ్ సమీపంలోని సిగ్నల్ క్రాసింగ్ అలాగే తప్పు దారిలో వెళ్లే ద్విచక్ర వాహనాలకు స్వయంగా ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ చర్యలు మంచిర్యాలలో ఇటీవల నిర్వహిస్తున్న రహదారుల భద్రత వంటి కార్యక్రమాలలో భాగంగా జరుగుతున్నాయని,ఇక్కడ ట్రాఫిక్ అధికారులు ప్రజలకు నియమాలు పాటించాలని, ప్రమాదాల క్షేత్రంలో నుంచి ప్రయాణికులను రక్షి ంచడం, మార్గాలని అనుసరించడం ద్వారా సార్వజనిక భద్రతను పెంపొందించడం, సమాజానికి ఎంతో మేలు అని సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు.


తప్పుదారిలో వెళ్లే ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ


అక్షరాభ్యాస దృశ్యం

## కిరణ్ మోడర్న్ స్కూల్‌లో సామూహిక అక్షరాభ్యాసం

**పెంచికల్ పేట్, జనవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో కిరణ్ మోడర్న్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం కరస్పాండెంట్ వేముల సాయికిరణ్ ఆధ్వర్యంలో వేదపండితులు మూలమఠం శివప్రసాద్ సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని తమ నూతన విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భక్తు రాంచంధర్, నాయకులు నగేష్, మధుకర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా సామూహిక హనుమ సింధూర అర్చనలు

**మందమర్రి, జనవరి 23, ప్రభాతవార్త**

వసంత పంచమిని పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని పాల చెట్టు ప్రాంతంలో గల పంచముచ ఆంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక హనుమ సింధూర అర్చన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారిని భక్తితో పూజించారు. ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తులతో కళకళలాడింది. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ, హనుమాన్ జన్మదినం, పూర్వాభాద్ర నక్షత్రం, వసంత పంచమి, శుక్రవారం కలిసి వచ్చిన శుభముహూర్తాన్ని పురస్కరించుకొని ఈ సామూహిక అర్చనలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీతమ్మ నుదుట ధరించిన సింధూరంతో శ్రీరామచంద్ర స్వామి క్షేమంగా ఉంటాడని తెలుసుకున్న హనుమంతుడు తన శరీరమంతా సింధూరం ధరించి అపార భక్తిని చాటుకున్నాడని వివరించారు. అలాంటి పవిత్రమైన వసంత పంచమి రోజున ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం అత్యంత శుభప్రదమని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలతో మార్మోగింది. భక్తులు స్వామివారి కృపా కటాక్షాలు లభించాలని ప్రార్థించారు.



# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



**లక్షెట్టిపేట, జనవరి 24, ప్రభాతవార్త**

పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్టు ప్రిన్సిపల్ కే. రామ కళ్యాణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ కసమల్ల విచ్చేశారు. చట్టాలపై అవగాహన బాలికల రక్షణే ధ్యేయం అనే విషయంపై అవగాహన కల్పిస్తూ ముఖ్య అతిథి సాయికిరణ్ మాట్లాడుతూ.. సమాజంలో బాలికల పాత్ర వెలకట్టలేనిదని, వారికి విద్య, వైద్యం సరైన రక్షణ కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లపై స్పందిస్తూ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలన,బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధమని తెలిపారు. బాలికల రక్షణ కోసం ఉన్న వివిధ చట్టాల గురించి విద్యార్థినులకు వివరించారు.ప్రస్తుతం సమాజంలో విచ్చల విడిగా చట్టవిరుద్ధమైన దత్తతలు జరగడం వల్ల బాలికల అక్రమ రవాణా వంటి పరిస్థితులకు దారితీస్తుందని వివరించారు. బాలికలు సామాజికంగా,ఆర్థికంగా, మానసికంగా ఎదగాలని లోనుకాకుండా మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని నేటి బాలికలు అబల కాదు సబల అని నిరూపించుకోవాలని సమాజంలో చైతన్య తీసుకు రావడంలో ప్రతి ఒక్కరు పాత్ర వహించాలని, ఎలాంటి అవసరం, ఇబ్బంది ఏర్పడిన ,1098 నెంబర్ కి ఫోన్ చేసి నిస్సందేహంగా చెప్పొచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి. సంతోష్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, ఎన్. రవీందర్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, రేష్మ చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, జి. సురేష్ లక్సెట్టిపేట ఎస్.ఐ, కె. సురేందర్, ఎ. శ్రీధర్ బార్ అసోసియేషన్ సభ్యులు,పోలీస్, న్యాయ విభాగాల అధికారులు బాలికలకు భద్రతపై భరోసా ఇస్తూ, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు చట్టం అండగా ఉంటుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థినుల భవిష్యత్తు కోసం తమ విలువైన సమయాన్నికేటాయించి, అవగాహన కల్పించిన అతిథులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు కళాశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## గిరిజన దేవతల కృపతో ప్రజలకు మేలు జరగాలి : ఎమ్మెల్యే

**పెంచికల్‌పేట్, జనవరి 23, ప్రభాతవార్త**



మండలంలోని గోంట్లపేట గ్రామంలో శుక్రవారం సమ్మక్క సారలమ్మలకు సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. దేవతలకు నిలువెత్తు బంగారం తూకం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దేవతలైన సమ్మక్క సారలమ్మల కృపతో ప్రజలందరికి ఆయురారోగ్యాలు, శుభఫలితాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొట్టుపల్లి కృష్ణవేణిహరీష్, రవీందర్, రాంచంధర్, నాయకులు గణపతి, నగేష్, మధుకర్ భాస్కర్ తదితరులు ప్రభాకర్, రాజన్న, వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ పిఎం శ్రీ జవహన్ నవోదయ విద్యాలయంలో నేషనల్ ఓటర్స్ డే

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో నేషనల్ ఓటర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఓటు హక్కు ప్రాధాన్యత, ఒక నాయకుడిని ఎంపిక చేసే విధానం పట్ల అవగాహన కల్పించారు. ప్రజా స్వామ్య వ్యవస్థ బలంగా ఉండడాన్ని తెలియజేసేది మన భారతదేశం అని అందులో ఓటర్లు ముఖ్యపాత్ర పోషిస్తారని విద్యార్థులకు విద్యాలయ ప్రిన్సిపాల్ రేపాల కృష్ణ తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించగా, ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, బాధ్యతాయుతమైన పౌరుడిగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో భాగస్వాములు కావచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడంతో పాటు, ఓటు హక్కుపై అవగాహన మరింత పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహన్ నవోదయ విద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## వసంత పంచమి వేడుకల్లో సరస్వతి పూజలు

**పెంచికల్‌పేట్, జనవరి 23, ప్రభాతవార్త :**

పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి పర్వదినం సందర్భంగా అర్చకులు విష్ణుతేజ చార్యులు ఆధ్వర్యంలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిలువేరు సుకన్య జ్ఞాపకార్థం ఆమె తల్లిదండ్రులు చిలువేరు భాస్కర్‌శారద ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెంపొందించాలానే ఉద్యేశ్యంతో ఈ సహాయాన్ని అందించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంచంధర్, ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల, ఉపాధ్యాయులు యాదగిరి, ఈశ్వర్ రావు, ఆప్తాబ్, గంగాభవాని, ఆత్మరామ్, నాగేశ్వర్ రావు, భాగ్య శ్రీ, భారతి, నాగరాణి, సంతోష్, ఉజ్వల, లక్ష్మి గ్రామస్థులు పాల్గొన్నారు.



గాయత్రి విద్యాలయ ఆవరణలో భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ కార్యక్రమం

## వసంత పంచమి సందర్భంగా గాయత్రి విద్యాలయంలో సరస్వతి పూజ

**చింతలమానేపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:**

మండలంలోని గాయత్రి విద్యాలయంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యాదేవత సరస్వతి అమ్మవారికి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి, పుష్పార్చనలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని అమ్మవారిని ప్రార్థిస్తూ విద్యాబుద్ధులు, సద్బుద్ధులు ప్రసాదించాలని కోరుకున్నారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వసంత పంచమి విద్యార్థుల జీవితంలో జ్ఞానం, వినయం, క్రమశిక్షణను పెంపొందించే పర్వదినమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని మరింత పెంచిందన్నారు.



సర్వే నిర్వహిస్తున్న అటవీ అధికారులు

## ట్రాన్సెక్ట్, ట్రైల్ సర్వే

**దహెగాం, జనవరి 23, ప్రభాతవార్త :**

దహెగాం మండలంలోని గిరవెల్లి, చంద్రపల్లి, హత్తిని అటవీ రిజర్వ్ ప్రాంతాల్లో అటవీ శాఖ సిబ్బంది ట్రాన్సెక్ట్, ట్రైల్ సర్వే నిర్వహించారు. సర్వే వన్య ప్రాణుల ఉనికి, వాటి కదలికలు, అవి ప్రయాణించే మార్గాలు, జంతు పాదముద్రలు, విసర్జన, అక్రమ వేట నివారణ, అటవీ వనరుల సంరక్షణ కు సర్వే కీలకంగా ఉపయోగపడుతుందని సేకరించిన సమాచారాన్ని భవిష్యత్ నిర్వహణ ప్రణాళికలకు వినియోగిస్తామని అటవీ శాఖ తెలియజేసింది. ఈ సర్వేలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీడీవో శ్రీనివాస్ ను సన్మానిస్తున్న సర్పంచ్ ఆకుల వెంకటేశం, గ్రామస్తులు

## సమస్యలు పరిష్కరించి.. అభివృద్ధికి సహకరించాలి

**తాండూర్, జనవరి 23, ప్రభాతవార్త :**

మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ ఆకుల వెంకటేశం కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్ ను కలిసి సమస్యలు వివరించి కొత్తపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి కొత్తపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవోను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కల మల్లేష్, స్నిద్ధ ఆశోక్, చీకటి వెంకటేష్, గౌడ్, కొల్లూరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## గంగాపూర్ జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**ఆసిఫాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:**

రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జరగనున్న బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం గంగాపూర్ గ్రామాన్ని సందర్శించి జాతర మహోత్సవాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచ్, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో త్రాగునీరు, పారిశుద్ధ్య, వాహనాల పార్కింగ్, దుకాణ సముదాయాలు, భారీ కేడ్లు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జాతరలో ప్రముఖుల సందర్శన, అత్యవసర సేవలు నిమిత్తం అంబులెన్స్, ఇతర పూర్తి ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చరిత్రను దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దర్శనం చేసుకుంటున్న జిల్లా కలెక్టర్ కె.హరిత

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ఆసిఫాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:**

ఆసిఫాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో వసంత పంచమి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జంబోజు తిరుపతి చారి ఆధ్వర్యంలో గణపతి పూజ, సంకల్పము, అగ్ని ప్రతిస్టాపన, శ్రీ సరస్వతీ మంత్ర ప్రయుక్త ఏకాదశ గాయత్రి యజ్ఞము, పూర్ణాహుతి, సరస్వతి అష్టోత్తరము నిర్వహించారు. వసంత పంచమి పర్వదినం రోజు అక్షరాభ్యాసాలకు విశేష ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో వందల మంది భక్తులు తమ చిన్నారులతో కలిసి ఉదయాన్నే పాఠశాలకు వచ్చి పూజలో పాల్గొని అక్షరాభ్యాసాలు చేయించుకున్నారు. అంతకుముందు వసంత పంచమి పురస్కరించుకొని ఆసిఫాబాద్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షకార్యదర్శులు ఉదయబాబు, శ్రీనివాస్ చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ గంధం శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు చిలివేరి వెంకటేశ్వర్లు, క్లబ్ కోశాధికారి శ్రీధర్, మాజీ క్లబ్ అధ్యక్షుడు పాత శ్రీనివాస్, సభ్యులు కోడిప్యాక వేణుగోపాల్, రవీందర్, పాఠశాల ప్రధానాచార్యులు గుండేటి కోటేశ్వరరావు, సమితి కార్యదర్శి నాగుల శ్రీనివాస్, భోగ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



సరస్వతీ పూజలో పాల్గొన్న భక్తులు



చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

### శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో..

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఆదర్శనగర్, ద్వారకానగర్ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ , శిశు మందిరాల జిల్లా అధ్యక్షురాలు డా. కొత్తపల్లి అనిత దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులతో తొలి అక్షరాలు రాయించి, వారి విద్యా ప్రయాణానికి శుభారంభం పలికారు. జ్ఞానప్రదాయిని అయిన సరస్వతీ దేవి ఆశీస్సులు విద్యార్థులందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇందూరి వెంకటేశం, మైలారపు మురళీధర్, హనుమండ్ల రాజన్న, దెబ్బటి శ్రీనివాస్, కంభంపాటి సంతోష్,భారతి, వాసవి సేవాదళ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు శ్రీవాణి, భవాని, ఆచార్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చింతలమానేపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:**

మండలంలోని డబ్బా గ్రామ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో వసంత పంచమి (మాఘ శుద్ధ పంచమి) సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు తూమోజు తిరుమలాచార్య చిన్నారులతో అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాఘ శుద్ధ పంచమి సరస్వతీ దేవి జన్మదినమని, ఈ పర్వదినాన అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞానవంతులుగా ఎదుగుతారని తెలిపారు. సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలిగి, అమ్మ కరుణతో సద్బుద్ధి, మేధ, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తులు వికసిస్తాయని పేర్కొన్నారు. విద్యాలయాల్లో ఇంకా చేరని చిన్నారులతో ఆలయంలో అక్షరాభ్యాసం చేయించామని, పిల్లలపై సరస్వతీ దేవి కటాక్షం ఉండి విద్యావంతులుగా, సరస్వతి పుత్రులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అద్దాల మల్లేష్, అంగన్‌వాడీ టీచర్లు పుష్పలీల, నిర్మల, రాజేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణం ద్వారకనగర్‌లో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సరస్వతీ మాత పుట్టినరోజున మాఘ శుద్ధ పంచమి సందర్భంగా గణపతి పూజ సరస్వతి పూజ హోమము, అక్షరాభ్యాస కార్యక్రమం చిన్నారులకు వేద పండితులచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, విద్యా సమితి మాతృమండలి పూర్వ పోషకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సరస్వతి మాత పూజ, యజ్ఞం హోమం, సరస్వతి మాత అష్టోత్తరములు, చిన్నారుల వేషధారణలు, వర్క్ షాప్ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు సమాజ బంధువులు పూర్వ విద్యార్థులు, పూర్వపోషకులు అక్షరాభ్యాసము చేయించుకొ తల్లితండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది,. ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థి బృందం పాల్గొన్నారు.



చిన్నారులతో అక్షరాలు రాయిస్తున్న డా. కొత్తపల్లి శ్రీనివాస్ డా. కొత్తపల్లి అనిత దంపతులు



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

## విద్యార్థులు చదువు, క్రీడల్లో ఎల్లప్పుడూ ముందుండాలి

**బెల్లంపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

సింగరేణి పాఠశాల విద్యార్థులు చదువు, క్రీడల్లో రాణించి తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు సింగరేణి పాఠశాలలో నిర్వహించిన వసంత పంచమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సరస్వతి మాత ఆశీస్సులు కలగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని జనరల్ మేనేజర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఎన్ఎస్టిఎస్ఈ టాలెంట్ టెస్ట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా ఆధునీకరణ పనులు చేయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జిఎం కె.రాజమల్లు, డీజీఎం (సివిల్) ఎస్ కే మదీనా బాషా, కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవితేజ, వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## భారీగా సిపిఐ పార్టీలోకి చేరికలు

**- సిపిఐ సిద్ధాంతాలకు ఆకర్షితులైన బెల్లంపల్లి బస్తీ యువకులు**

**మందమర్రి, జనవరి 23, ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ డి.ఆర్. శ్రీధర్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి బస్తీకి చెందిన బడికెల అవినాష్ నాయకత్వంలో 30 మంది సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సిపిఐ పార్టీ సభ్యత్వం స్వీకరించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య నూతన సభ్యులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమోళి మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పార్టీగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ, కార్మిక వర్గానికి ఎన్నో హక్కులు, చట్టాలు సాధించి పెట్టిన చరిత్ర గల పార్టీ అని తెలిపారు. ప్రజలందరూ ఈ పార్టీని ఆదరించి అక్కున చేర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గుండా చంద్రమాణిక్యం, రత్నం రాజం, బొంతల లక్ష్మీనారాయణ, నాయకులు కామ్రేడ్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన సర్పంచ్ కావేరి

**నార్నూర్, జనవరి 23, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఉర్దూ హైస్కూల్‌లో ఏఐఎంఐఎం ఆధ్వర్యంలో సర్పంచ్ బానోత్ కావేరి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ ఖురేషి, ఏఐఎంఐఎం అధ్యక్షుడు షకీబ్ ఖాన్, జనరల్ సెక్రటరీ ఇలియాస్, అంజద్ ఖాన్, జాహెద్, హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సుల్తాన్ ఖాన్, మహమ్మద్ చాంద్, హెడ్ మాస్టర్ నరేందర్ రెడ్డి, హరిచంద్ టీచర్,దళిత రత్న కొర్రల మహేందర్,హబీబ్, ఇమ్రాన్, మసూద్, రహెల్ ఖాన్, బిలాల్, జాకీర్, తాజు తదితరులున్నారు.




విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్ బానోత్ కావేరి, ఎంఐఎం నాయకులు